**ఆదర్శాలకు ఆచరణకు ఆలుమగల మధ్య వుండే అఘాతాన్ని నాటకీయంగా సవరించవచ్చా ?**

“వచ్చిన వాళ్ళందరినీ నువ్విలా యెందుకు కాదంటున్నావో నా కసలు అర్థంగావటంలేదు.” గదిలోకి విసురుగావస్తూ అంది లలిత.

“ఏనేం చేశానమ్మా” చదువుతున్న పుస్తకంనుండి చూపు మరల్చకుండానే తాపీగా అంది గీత

“ఇంకేంచేయాలి, ఒక్కొక్కరు రావటం ... పిల్ల నవ్విందనటం... ఆ తర్వాత మాట్లాడకుండా వెళ్ళటం.”



# గీతారహస్యం

అక్కల సరస్వతీ బాబూరావు

“అందుకు నేనేం చెయ్యానమ్మా”

“నువ్వేమీ చేయవద్దనే చెపుతున్నాను. వాళ్ళకు నువ్వు నచ్చావని చెప్పగానే ఊరుకోకూడదూ? అయిదు నిమిషాలు ఇంటర్వ్యూ కావాలంటావు. అంతే- మళ్ళ వాళ్ళు తిరిగిచూడరు.”

“ఓ. అదా” పకపక నవ్వింది గీత.

* * *

“గీతా- ప్లీజ్. నీకెలాంటి భర్త కావాలనుందో కనీసం అదైనా చెప్పు. మా ప్రయత్నాలు మేము చేస్తాం”

“అంటే” ఆశ్చర్యంగానే అడిగింది గీత

“అంటే యేముంది? అందగాడు కావాలా? కారున్నవాడు కావాలా? డాక్టరు కావాలా?....”

“అమ్మా! కారూ. మేడ. బేంక్ ఎకౌంట్.... ఇవన్నీవుంటే ఆడది సంతోషంగా వుండగలదనే నువ్వనుకొంటున్నావా? అయినా అంత అంతస్థుగల వాడిని కోరుకోటానికి నేను మన పరిస్థితులు అర్థంచేసికోలేని మూర్ఖురాలినికాదు. ఈ విషయం నువ్వు తెలిసికొంటే మంచిది.”

“కబుర్లు బాగానే చెబుతావు. అసలు విషయానికి జవాబు చెప్పవు. నువ్వా శ్రీధర్ సంబంధం వద్దని అనకపోతే రెండేళ్ళక్రితమే నీ పెళ్ళయి వుండేది.”

“అవును. అయివుండేది. కాని.... ఆ పదిహేనువేల కట్నం. లాంఛనాలు. పెళ్ళి ఖర్చులంటూ అంతా కలిపి పాతికవేలు లెక్కచెప్పిన ఆ ప్రబుద్ధుడికోసం ఈ ఇల్లు అమ్మి నా పెళ్ళిచేసేవాళ్ళు. అదీ చాలక పోతే అప్పులపాలయ్యేవాళ్ళు. అంతేగా?”

“ఏదోచేసి మా తిప్పలు మేం పడేవాళ్ళం. నీ వివాహమైందనే మనశ్శాంతి

మాకుండేది."

"కాని ప్రతి క్షణం నేను మాత్రం అశాంతితో కుమిలిపోయేదాన్ని."

* * *

బి.కాం. సెకెండ్ క్లాసులో పాస్ అయిన గీత ఉద్యోగం చేయడం తండ్రికి యిష్టం లేదు. ఉన్న ఒక్క అమ్మాయికి పెళ్ళి చేయాలని, ఆమెను గృహిణిగా చూడాలని తలిదండ్రుల కోరిక నాలుగు సంవత్సరాలుగా చూస్తున్న సంబంధాలలో గీత నచ్చలేదని కొందరు. గీతకు అబ్బాయి నచ్చక కొన్ని సంబంధాలు కుదరలేదు

చాలారోజుల తర్వాత ఆరోజు మళ్ళీ పెళ్ళిచూపులకు తయారయింది గీత!

సురేష్ అందగాడేగాక చాలా మంచి వాడనికూడ ప్రభాకర్ అభిప్రాయం! ఎందుకంటే సురేష్ తండ్రి ప్రభాకర్ స్నేహితుడు! పైగా ఆ కుటుంబంతో అతడి పరిచయం తక్కువైనదేమీకాదు.

"అమ్మాయి నచ్చాలేగాని మ నువ్వే మీ యివ్వకపోయినా మేము అడగం!" అని వాళ్ళన్నప్పుడు ప్రభాకర్ యెంతో ఆనందించాడు. ఆ విషయమే భార్యకుకూడా చెప్పాడు

"గీతా! నాన్నగారు చెప్పింది విన్నావుగదా! ఈసారైనా జాగ్రత్తగా వుండు. నువ్వు అతడితో మాట్లాడాలని అడగకు" అని చెప్పివుంచింది తల్లి. వాళ్ళు వచ్చే ముందు.

అనుకొన్న సమయానికి సురేష్ తల్లితో వచ్చాడు లలిత సురేష్ తల్లికి ఇల్లు చూపుతుండగా అడగవలసినది అడగనే అడిగింది గీత సురేష్‌ను

* * *

వారం రోజులైంది

సురేష్ వాళ్ళనుండి వుత్తరంలేదు!

"గీతా నేనొక విషయం అడుగుతాను. నిజం చెబుతావా?" గీత గదిలోకివస్తూ అడిగింది లలిత!

"నీముందు అబద్ధం ఆడటం నాకింకా తెలియదమ్మా."

"మొన్న సురేష్‌తోకూడా నువ్వు ప్రత్యేకంగ మాట్లాడావుగదూ?"

"అవును!"

"ఏం మాట్లాడావో తెలిసికొందామని"

"అమ్మా నాకు జీవితంలో వివాహం వల్ల కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలున్నాయి. అవి మీ తరానికి నచ్చకపోవచ్చు."

"ఏమిటా అభిప్రాయాలు?" లలిత అడిగింది.

"నేను అశాంతిని భరించలేని వ్యక్తిని. అందుకే నా దాంపత్య జీవితంలో అశాంతి వుండకూడదని కోరుకొంటున్నాను. నాకు





గమ్మత్తుల గారడీ చేద్దాం.... కడుపుకొంత పూరట చేద్దాం...
ఫోటో: సి.హెచ్. మున్నీ

భర్తగా వచ్చేవ్యక్తి ప్రతి చిన్న సంఘట ననూ పెద్దిగా ఊహించి భయపడేవాడిగా వుండకూడదు. కష్టాలను నవ్వుతూ భరించ గలిగే వ్యక్తి నాకు భర్తగా రావాలి."

"కాని గీతా. జీవితంలో సుఖాలకంటే కష్టాలతో గడపవలసిన రోజులే యెక్కువ వుండవచ్చు. ఏదో ఒక సమయంలో ఏ మనిషైనా తనకు కలిగిన ఏ ఒక్క కష్టానికో బాధపడక మానడు."

"కావచ్చు. ఆ బాధను బయటకు వ్యక్తంచేసి. ఇతరులనుకూడ బాధపెట్ట కూడదు. కష్టాలనేవి సహజం. కాని కష్టాల్లోనే సుఖాన్ని వెదుక్కోవాలి. అలాగే దుఃఖంలోకూడ సంతోషాన్ని వెదుక్కో గలగాలి. ఉన్నదాన్లో తృప్తి పడకుండా అత్యాశకుపోయే వాళ్ళంటె నాకు నచ్చదు. ఆత్మసంతృప్తి వుండాలి."

"నిజమేనమ్మా. ఆత్మ సంతృప్తివున్న వ్యక్తి నీవు కోరుకొన్నట్లు చాలావరకు సంతోషంగా గడపగలడు. కాని అందరూ అలా వుండి తీరాలనటం భావ్యంకాదు."

అంది నిదానంగ లలిత.

"అందరి విషయం వదిలెయ్. నేను మాటాడేది నా కాబోయే భర్త గురించి; అంతే కాదమ్మా. భర్త భార్యను ఆజ్ఞా పించవచ్చు. కాని ఆ ఆజ్ఞ ఆమె వ్యక్తిత్వా నికి భంగం కలిగించకూడదు. అలాగే భార్య ఆత్మాభిమానానికి దెబ్బ తగిలే విధంగా ప్రవర్తించినా నేనుసహించను."

"ఊఁ ఇంకా" అంది లలిత సహనం కోల్పోయినట్లు.

"జీవితానికి భయపడేవాళ్ళను నేను అసహ్యించుకొంటాను. ఏ పరిస్థితిలో నైనా జీవితానికి యెదురీదే వాళ్ళంటే నాకెంతో గౌరవం. చివరగా ముఖ్యంగా నాకు కావల్సింది భార్యాభర్తలమధ్య రహస్యాలంటూ వుండకూడదు."

"బాగుంది గీతా నీ అభిప్రాయాలను నేను కాదనలేను. అలాంటి దాంపత్యం నిజంగ ఆదర్శ దాంపత్యమే అవుతుంది. కాని ఇక్కడ నువ్వొక విషయం ఆలో చించటంలేదు అనుభవంతో నేను చెప్పు తున్నాను

పురుషుడెప్పుడూ తనకంటే అన్ని విధాలా భార్య తక్కువలోవుండాలని కోరు కొంటాడు స్త్రీ వ్యక్తిత్వాన్ని పురుషుడి అహంకారం వొప్పుకోదు. ఇది నువ్వు గ్రహించాలి."

"అలా నేను వొప్పుకోలేనమ్మా ఒకరి మనస్తత్వాలు ఒకరికి సరిపడకపోతే జీవి తాంతం బాధపడాలి. అంతకంటే వివాహం కాకపోవటమే మంచిది."

"అలా అనకు గీతా. మీ తరం జీవి తాన్ని ఒకవైపునుంచే చూస్తారు. కొంత వరకే అర్థం చేసుకొని ఆలోచిస్తారు."

"అంటే...."

"భార్య తనకు తానుగా భర్తకు ఆత్మా ర్పణ చేసుకోవడంలో ఆనందం వుంది. అలాతనుతాను అర్పించుకోవడంలోతన వ్యక్తిత్వానికి దెబ్బ తగిలినా ఆమె బాధ పడదు. ఇదిఅనుభవంతో తెలిసేవిషయం!"

"నీతో నేను యేకీభవించలేనమ్మా"

* * *

"నిన్ను చూడగానే నాకెంతో నచ్చావు. నీలాటి అమ్మాయికోసమే నేనిన్నాళ్ళూ వేచి వున్నాను. ఆదర్శాలు స్త్రీలకేకాదు పురుషులకూవుంటాయి. మన అభిప్రాయాలు యేకం కావటం నిజంగ నా అదృష్టం"

"అవునుగాని మీరు నన్ను చూసి వెళ్ళిన తర్వాత వారంవరకు ఉత్తరం వ్రాయలేదు గదా. ఇక మీ సంబంధం కూడ పోయిం దనుకొని అమ్మ చాలా బాధపడింది."

"అవును. మీకు జవాబు వ్రాయటంలో ఆలస్యమే అయింది" గుర్తు తెచ్చుకుంటూ అన్నాడు సురేష్.

అప్పటికి వారి వివాహం అయి ఆరు నెలలయింది చూడముచ్చటగా వున్న ఆ జంటను. వారి అన్యోన్యతను చూసి ఇరుగు పొరుగు తెగ మెచ్చుకొనేవారు.

కాలం అలాగే సాగిపోతే బాగానే వుండేది. కాని ఒక రాత్రి సురేష్ బాగా త్రాగి రావటంతో ఆ కుటుంబంలో అశాంతి చెలరేగింది

ఆ సంఘటన .... ప్రశాంతంగా వున్న కొలనులో రాయివిసిరినట్లైంది. ఆ రాత్రి ఆ ఇద్దరి మధ్య మొదటిసారిగా ఘర్షణ జరిగింది. గీత వెళ్ళి దూరంగ పడుకొంది. అయినా ఆమె మనసు చాల వేదనకు గురి అయింది తననుతాను సంబాళించుకోలేక పోతోంది.

అదే సమయంలో యేమీ జరగనట్లే ప్రశాంతంగా నిద్రపోయాడు సురేష్.

* * *

నాలుగు రోజులనుండి సురేష్. గీతల మధ్య మాటలు లేవు. ఎడమొఖం పెడ



'గువ్వల జంట" - కృష్ణంరాజు, జయసుధ

మొఖంగా వుంటున్నారు. గీతకెంతో అని జడిగా వుంది. మనసు పరిపరి విధాలుగా పోతోంది. అతడిని పలుకరించాలంటే అభిమానం అడ్డువస్తోంది.

మళ్ళీ ఆ రాత్రి సురేష్ నిషాలో ఇంటికి రావటం చూసిన గీతకు వళ్ళంతా కారం రాసుకొన్నట్లు ఫీలయింది. అతడు పలకరించినా సమాధాన మీయకుండ గదిలోకి వెళ్ళి తలుపులు మూసుకొంది.

తెల్లవారింది....

కాని గీత గదిలోనుంచి బయటకు రాలేదు పనిమనిషి వస్తే సురేష్ లేచాడు. పనిమనిషితో కాఫీ పెట్టించుకొని త్రాగాడు

ఎనిమిది దాటిన తర్వాత లేచిన గీత కాఫీ త్రాగి వచ్చి మళ్ళీ గదిలో కూర్చుంది.

ఆఫీసుకు టైమవుతోంది సురేష్‌కు. గీత గదిలోనుంచి బయటకు రాకపోవటం చూసి విసుగ్గా గదిలోకి వెళ్ళాడు.

"లేచి వంటచెయ్ నాకు ఆఫీసుకు టైమవుతోంది"

గీత నిరసనగా అతడివైపు చూసి తల తిప్పుకొంది. ఆ చూపులు 'నీతో నాకు మాట లేమిటి?' అన్నట్లున్నాయి.

"నీకే చెప్తోంది. వినబడుతోందా?"

"ఇక్కడెవరికీ చెవుడు లేదు"

"అయితే యెందుకు కదలవు?"

"వంట చేయను గాబట్టి."

"వంట చేయవా? మరి నేను ఆఫీసుకు వెళ్ళేదెలా, అసలు వంట యెందుకు చేయవు?"

"కారణం చెప్పవలసిన అవసరం నాకేంలేదు."

"భర్త అడుగుతుంటే కారణం చెప్పవా? అంత నిర్లక్ష్యమా?"

"ఈ ప్రశ్నలే నేనూ మిమ్మల్ని అడిగాను. 'ఎందుకు త్రాగారు? నాతో ఏ అలవాట్లూ లేవని అబద్ధం యెందుకు చెప్పారు?' అని' కాని మీ నుండి నాకు సమాధానం లేదు."

"అయితే...."

"అయితే లేదు. ఏమీలేదు. మన ఇద్దరి మధ్య యెలాటి రహస్యాలూ వుండకూడదనే ఒప్పందం మీద మన వివాహం జరిగింది కాని.... కాని.... మీరు నన్ను మోసం చేశారు. మాటలతో మోసగించి వివాహం చేసికొన్నారు. మీ నిజరూపం యిప్పుడు తెలుస్తోంది." గీతకు ఆపుకొందామని ప్రయత్నించినా కళ్ళలో నీళ్ళు తిరిగినయి.

"అవును. నేను చేసింది మోసమే నీ నియమాలకు కట్టుబడి వుండాలనే రూలేం లేదు నా యిష్టం వచ్చినట్లు చేస్తాను"

గీత కళ్ళెత్తి అతడి కళ్ళలోకి చూసింది!

అవి అగ్ని గోళాల్లా వున్నయి! "ఛీ! నీ చూపులకు మసి అయిపోతాననుకొంటున్నావా? అంత పతివ్రతవు కాదులే. లేచి మర్యాదగా వంటచెయ్"

"నేను చేయను కావాలంటె హోటల్లో తినండి."

"ఏమన్నావ్?" విసురుగ వచ్చి చేయి యెత్తాడు.

"ఆగండి అక్కడే" గర్జించింది గీత.

"నా మీద చేయి చేసుకోవాలని చూస్తారా? సిగ్గులేదూ?"

మరో మాటకు అవకాశం యివ్వకుండా సూట్‌కేస్ తీసుకొని గుమ్మం దాటింది.

* * *

గీత పుట్టింటికి వచ్చి పది రోజులైంది.

తల్లి తండ్రీ యెంత చెప్పినా భర్త దగ్గరకు వెళ్ళటానికి అంగీకరించలేదు.

"అతడిదగ్గరకు వెళ్ళకుండ యిలా ఆదర్శాలు వల్లెవేస్తూ ఎన్నాళ్ళు కూర్చుంటావ్?" ఒకరోజు తల్లి కేకలేసింది.

"అమ్మా నాకు పెళ్ళికిముందు నూరిపోయకు. నా చేతిలో డిగ్రీ వుంది. నాకు గుప్పెడు మెతుకులు దొరికే ఉద్యోగం రాకపోదు. ఎల్లకాలం నీకు భారంగ వుంటానని మాత్రం అనుకోకు" అంది నిశ్చితమైన అభిప్రాయంతో.

"అవేం మాటలే తల్లీ" అంటూ లలిత కన్నీళ్ళు తుడుచుకొంటూ వెళ్ళిపోయింది.

ఆ తర్వాత మరెవ్వరూ గీతదగ్గర ఆ ప్రసక్తి తీసుకురావడానికి సాహసించలేదు.

* * *

మరో వారం గడిచింది.

హఠాత్తుగా సురేష్ రావటం చూసి అత్తమామలు మామూలుగా ఏమీ జరగనట్లే అతడిని ఆప్యాయంగా ఆహ్వానించారు.

"గీత యేదీ" అత్తగారిచ్చిన కాఫీ అందుకొంటూ అడిగాడు.

"గదిలో వుంది బాబూ."

కాఫీ పూర్తిచేసి గదిలోకి వెళ్ళాడు. గీత కిటికీ దగ్గర నిలబడి బయటకు చూస్తోంది.

"గీతా" ఆ కంఠంలోని మాధుర్యం ఆమెను పరవశింపజేసినా ఆమె అక్కడనుండి కదల్లేదు.

కనీసం వెనక్కు తిరిగి చూడలేదు.

"అంత కోపమా!" దగ్గరకువచ్చి ఆమెను తనవైపు తిప్పుకొంటూ అడిగాడు.

గీత దూరంగా జరిగింది. విచిత్రంగా అతడిని చూసింది.

"గీతా నీకు నిజం చెపుతున్నాను. నీ ఆదర్శాలను నువ్వెంతవరకు ఆచరణలో పెట్టగలవో చూడాలనిపించింది. నీ వ్యక్తిత్వాన్ని పరీక్షించా లనుకొన్నాను. అందుకే జరిగిందంతా ఓ చిన్న పరీక్ష!

గీతా నువ్వే గెలిచావ్! నా ప్రవర్తనంతా వట్టి నటన! నీకు చాల కష్టం కలిగించాను. క్షమించు గీతా!"

అతడిలోని నిజాయితీని తన కళ్ళతో వెదకాలని ప్రయత్నిస్తోంది గీత. ●